BCINEET OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 128 | గురువారం | 21-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

## ఫ్లాప్ దర్శకుడితో మరోసారి భారీ రిస్క్?



అక్కినేని నాగచైతన్య 'తండేల్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని మంచి ఫామ్‌లో ఉన్నాడు. బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నాడు. ప్రస్తుతం ఆయన 'విరూపాక్ష' చిత్రంతో సెన్సేషన్ క్రియేట్ చేసిన కార్తీక్ దండు దర్శకత్వంలో 'వృషకర్మ' అనే మైథికల్ మిస్టరీ థ్రిల్లర్ చేస్తున్నారు. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుండగా.. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే.. తాజాగా నాగచైతన్య నెక్ట్స్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన ఒక ఫ్లాప్ దర్శకుడితో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని టాక్. ఒకప్పుడు తనదైన మాస్, యాక్షన్ చిత్రాలతో ప్రత్యేక గుర్తింపు పొందిన కోలీవుడ్ సీనియర్ దర్శకుడు లింగుసామి ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు సమాచారం.

తెలుగులో రామ్ పోతినేని హీరోగా 'ది వారియర్' మూవీ తీసి భారీ డిజాస్టర్ అందుకున్న లింగుసామి.. ఇటీవల చైతు కోసం ఒక పవర్ ఫుల్ మాస్ కథను సిద్ధం చేశారట. ఆ కథ విన్న నాగచైతన్యకు బాగా నచ్చడంతో సినిమా చేయడానికి ఒప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఈ కాంబినేషన్ వార్త విన్న అక్కినేని అభిమానుల్లో కాస్త ఆందోళన మొదలైంది. ఎందుకంటే, గతంలో నాగచైతన్య కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ వెంకట్ ప్రభు దర్శకత్వంలో చేసిన 'కస్టడీ' సినిమా బాక్సాఫీస్ డిజాస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఫామ్‌లో లేని మరో కోలీవుడ్ దర్శకుడు లింగుసామితో చైతు రిస్క్ చేస్తుండటంతో.. ఈసారైనా హిట్ కొడతాడా? లేదా మళ్లీ పాత ఫలితమే రిపీట్ అవుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## ఆశలన్నీ ఆ సినిమాపైనే పెట్టుకున్న భాగ్యశ్రీ బోర్సే

టాలీవుడ్ యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.. మాస్ మహారాజా రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతోప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా తర్వాత ఆమె మరికొన్ని చిత్రాల్లో నటించినప్పటికీ, అవి బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేక డిజాస్టర్లుగా మిగిలిపోయాయి. అయితే చిత్రాల పరాజయాలతో సంబంధం లేకుండా ఈ ముద్దుగుమ్మ క్రేజ్ మాత్రం రోజురోజుకూ భారీగా పెరుగుతోంది. తన అందం, అభినయంతో కుర్రకారును ఆకట్టుకున్న భాగ్యశ్రీ బోర్సేకు వరుస అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం భాగ్యశ్రీ కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ సరసన 'సెయాన్' అనే భారీ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తూ తమిళ ఇండస్ట్రీలోకి అడుగుపెడుతోంది. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభం కాగా, ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు ప్రేక్షకుల్లో అంచనాలను పెంచేశాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న భాగ్యశ్రీ, ఈ ప్రాజెక్ట్ గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.

సినిమా కథ గురించి ఇప్పుడే ఎక్కువ విషయాలు వెల్లడించలేనని చెబుతూనే.. ఈ చిత్రంలో తన పాత్ర చాలా కీలకంగా ఉంటుందని స్పష్టం చేసింది. ఒక నటిగా తనలోని ఉత్తమ ప్రతిభను బయటకు తీసేందుకు, ప్రేక్షకులకు తన నటనను నిరూపించుకోవడానికి, ఈ సినిమా ఒక మంచి వేదిక అవుతుందని ఆమె గట్టి నమ్మకం వ్యక్తం చేసింది. సినిమాల్లో నటించేటప్పుడు నటీనటులు తాము చేసే పాత్రలకు, ప్రేక్షకులకు నిజాయితీగా ఉండాలని భాగ్యశ్రీ బోర్సే తన అభిప్రాయాన్ని పంచుకుంది. అందుకోసం తాము నటించే చిత్రాల భాషను ఖచ్చితంగా నేర్చుకోవాలని ఆమె పేర్కొంది. గతంలో తెలుగులో రౌడీ హీరో విజయ్ దేవరకొండకు జంటగా 'కింగ్‌డమ్' చిత్రంలో నటించినప్పుడు, ఆ భాషపై పట్టు సాధించి తన పాత్రకు తానే సొంతంగా డబ్బింగ్ చెప్పుకున్న భాగ్యశ్రీ.. 'సెయాన్' సినిమా కోసం కూడా ప్రస్తుతం ప్రత్యేకంగా తమిళ భాషను నేర్చుకుంటున్నట్లు వెల్లడించింది.


## ఇక్కడితో ఆగదు

అజయ్ జ్ఞానముత్తు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సరికొత్త హారర్ థ్రిల్లర్ 'డిమాంటీ కాలనీ-3'. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ 'డిమాంటీ కాలనీ-2' సినిమాకు సీక్వెల్‌గా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో అరుళ్ నిధి, ప్రియా భవానీ శంకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాలో అరుళ్ నిధితో పాటు విలక్షణ నటుడు గురు సోమసుందరం ఒక కీలకమైన 'లైబ్రేరియన్' పాత్రలో కనిపిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ మొత్తం పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులను శరవేగంగా జరుపుకుంటూ త్వరలోనే థియేటర్లలోకి రావడానికి సిద్ధంగా ఉంది. ఈక్రమంలో.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న డైరెక్టర్ అజయ్ జ్ఞానముత్తు, ఈ సినిమా గురించి కొన్ని షాకింగ్ కామెంట్స్ చేశారు. "డిమాంటీ కాలనీ-3 సినిమా చాలా భారమైన, ఉత్కంఠభరితమైన, తీవ్రంగా భయపెట్టే చిత్రంగా ఉండబోతోంది. థియేటర్‌లో ఈ మూవీ చూసి భయపడకుండా ఎవరూ బయటకు రాలేరు.

ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు క్వెంటిన్ టరాంటినో ఒకసారి.. 'మీరు సినిమాను అధ్యయనం చేయలేరు, కేవలం అనుభూతి చెందగలరు' అన్నారు. అది వంద శాతం నిజం, నేను ఈ చిత్రం విషయంలో ఆ భయాన్ని అనుభూతి చెందాను" అని అజయ్ తెలిపారు. మొదటి భాగం రిలీజ్ అయినప్పుడు దానికి సీక్వెల్స్ తీయాలనే ఆలోచన లేదని, కేవలం ఒకే ఒక సినిమాగా తీశామని డైరెక్టర్ స్పష్టం చేశారు. అయితే రెండో భాగం తీసేటప్పుడు మాత్రం, కథలోని లాజిక్‌లను వివరిస్తూ మొదటి భాగానికి అనుసంధానించడం పెద్ద సవాలుగా మారిందని అన్నారు. తనకు లెజెండరీ దర్శకుడు హిచ్‌కాక్ సినిమాలు అంటే చాలా ఇష్టమని, ఆయన థ్రిల్లర్ చిత్రాల్లో ఎంతో కచ్చితత్వం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ హారర్ సిరీస్‌ను ఇక్కడితో ఆపడం లేదని.. 'డిమాంటీ కాలనీ కథను డిమాంటీ కాలనీ-4, డిమాంటీ కాలనీ-5, డిమాంటీ కాలనీ-6 వరకు' కొనసాగించేలా ముందే ఒక పక్కా ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్లు అజయ్ జ్ఞానముత్తు సంచలన ప్రకటన చేశారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.




## 'డ్రాగన్' బాక్సాఫీస్ ఊచకోత ఖాయం



జూనియర్ ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రానికి 'డ్రాగన్' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు ముందు నుంచి ప్రచారం జరుగుతోంది. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ టైటిల్‌ని రివీల్ చేయడమే కాదు, సుమారు నాలుగు నిమిషాల నిడివిగల ఒక పూర్తిస్థాయి ట్రైలర్ లాంటి గ్లింప్స్ వీడియోని రిలీజ్ చేసింది సినిమా టీమ్.

మే 20వ తేదీ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేయగా, ఈ గ్లింప్స్ మొత్తం సినిమా కంటెంట్ ఎలా ఉండబోతోంది అనే విషయం మీద క్లారిటీ ఇచ్చేసినట్లు అయింది. 'సలార్', 'కేజీఎఫ్' సిరీస్ సినిమాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న ప్రశాంత్ నీల్, తన మార్క్ ఏమాత్రం తగ్గకుండానే ఈ గ్లింప్స్ కట్ చేశాడు.

మొత్తం మీద గ్లింప్స్ చూస్తుంటే మాత్రం, ఎన్టీఆర్ - నీల్ సినిమా అయిన 'డ్రాగన్' మీద ఒక్కసారిగా అంచనాలు ఏర్పడేలా చేసింది. నిజానికి ఈ సినిమా ఈ ఏడాది రిలీజ్ కావాల్సి ఉంది, కానీ షూట్లు వాయిదా పడుతూ వస్తూ ఉండడంతో, వచ్చే ఏడాది రిలీజ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

BCINEET
OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 128 | గురువారం | 21-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

## నా టార్గెట్ అదే



మలయాళ ముద్దుగుమ్మ మమిత బైజు 'ప్రేమలు' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ఆ క్యూట్ లవ్ స్టోరీ తెచ్చిన క్రేజ్‌తో కోలీవుడ్, టాలీవుడ్‌లలో వరుస ఆఫర్లు అందుకుంటూ ప్రస్తుతం ట్రెండింగ్ హీరోయిన్‌గా దూసుకుపోతోంది. ఇటీవల విడుదలైన 'డ్యూడ్' మూవీతో మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఈ భామ.. ప్రస్తుతం చేతినిండా ప్రాజెక్ట్స్‌తో ఫుల్ బిజీగా గడుపుతోంది. కోలీవుడ్ స్టార్ విజయ్ నటిస్తున్న చివరి చిత్రం 'జననాయగన్' లో మమిత ఒక కీలక పాత్రలో కనిపించనుంది. దీనితో పాటు, 'ప్రేమలు' సినిమాలో తనతో పాటు నటించిన సంగీత్ ప్రతాప్‌తో మరోసారి జోడీ కట్టబోతోంది. అలాగే అశోక్ సెల్వన్ సరసన 'ఇరండు విధానం' అనే చిత్రంలో కూడా నటిస్తోంది. ఇవే కాకుండా, స్టార్ హీరో సూర్య కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' అనే మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లో కూడా మమిత బైజు హీరోయిన్‌గా కనిపించనుంది.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మమిత తన కెరీర్ , వ్యక్తిగత ఆలోచనలపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. "సినిమాలు కేవలం డబ్బు, పేరు కోసం కాకుండా.. అభిమానుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయేలా ఉండాలన్నదే నా ప్రధాన లక్ష్యం. సినిమాల ద్వారా లభించే ఆ ప్రేమతోనే ఒక చక్కటి కుటుంబాన్ని, బంధాన్ని ఏర్పరచుకోవాలని ఆశపడుతున్నాను. ఎప్పుడో ఒకరోజు భవిష్యత్తులో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు, నేను గడిపిన కాలం, నా సినిమా ప్రయాణం నాకు ఎనలేని ఆనందాన్ని ఇవ్వాలి. అలాంటి మధురమైన జ్ఞాపకాల కోసమే నేను ఈ సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను" అని చెప్పుకొచ్చింది. మమిత చేసిన ఈ క్లాసిక్ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఆమె ఆలోచనా విధానాన్ని చూసి అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.




## మహిళలపై వివక్ష

తన సెన్సేషనల్ కామెంట్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్న పార్వతి తీరువోతు తమిళ, మలయా చిత్రాల్లో నటించి మెప్పించారు. చివరగా.. 'తంగలాన్' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ తర్వాత నుంచి సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన ఆమె నిత్యం పలు విషయాలపై స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా పార్వతి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా ఇండస్ట్రీలో ఎంత ప్రతిభ ఉన్నా.. చిత్రాలు బాక్సాఫీసు వద్ద సూపర్ హిట్ అయి వసూళ్లు రాబట్టినా.. మహిళలను సులభంగా పక్కన పెట్టేస్తారని ఆవేదన వ్యక్తం చేసింది. "మనం ఎంత బాగా నటించినా.. ప్రేక్షకులను థియేటర్లకు రప్పించినా.. వ్యవస్థలో మహిళలు కేవలం వాడుకుని వదిలేసే వస్తువులనే భావన బలంగా ఉంది. మనం నిజాలు మాట్లాడి ఎదుటివారికి ఇబ్బంది కలిగిస్తే.. ఎంతపెద్ద సూపర్ స్టార్ అయినా సరే చాలా ఈజీగా పక్కన పెట్టేస్తారు" అని చెప్పుకొచ్చింది. అలాగే తాను ఇండస్ట్రీలోని లోపాలను ప్రశ్నించడం మొదలుపెట్టిన తర్వాత తనపై విమర్శలు, వ్యతిరేకత ఎక్కువయ్యాయని పార్వతి తెలిపారు.

తన సినిమాలు హిట్ అయి, తన ఫేమ్ పెరిగితే ఇతరులను దోపిడీ చేసేవారికి అవకాశాలు తగ్గుతాయనే భయంతో కొందరు గ్రూపులుగా ఏర్పడ్డారని ఆమె ఆరోపించారు. "మామూలుగా అయితే ఒకరి ముఖం ఒకరు చూసుకోని వారు కూడా, నన్ను టార్గెట్ చేయడానికి ఒకటయ్యారు. పరిశ్రమలో తీవ్రవాదులు, మహిళా ద్వేషుల మధ్య ఉన్న ఐక్యత మరెక్కడా ఉండదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీనివల్ల మానసికంగా ఎంతో ఒత్తిడికి గురయ్యానని ఆమె పేర్కొన్నారు. ఒకప్పుడు తనపై వచ్చే విమర్శలకు సమాధానం చెప్పాలని అనుకునేదాన్నని, కానీ ఇప్పుడు ఆ అవసరం లేదనిపించిందని పార్వతి అన్నారు. పెద్ద పెద్ద స్టార్ల భాగమైన విషయాలను ప్రశ్నించడం వల్ల చాలా మందికి తాను నచ్చలేదని, అయినా తన విలువలను వదులుకోలేదని చెప్పారు. తనను తప్పుగా అర్థం చేసుకునేవారికి ఆ స్వేచ్ఛను వదిలేశానని అన్నారు. అందరూ తనను అర్థం చేసుకోవాలనే పట్టింపు తనకు లేదని పేర్కొంది. నిరంతరం పోరాడటం వల్ల తన నటనపై ప్రభావం పడుతోందన్న భావన కలుగుతోందని చెప్పింది. అందుకే ఇప్పుడు తాను మౌనంగా ఉండటమే మంచిదని భావిస్తున్నప్పటికీ... తాను భయపడి వెనక్కి తగ్గినట్లు అందరూ అనుకుంటున్నారని కానీ ఈ మౌనమే తనను మరింత శక్తివంతురాలిని చేసిందని పార్వతి స్పష్టం చేశారు

## ఇలాంటి పనులు చేయడం ఎంత సిగ్గుచేటు



నటుడు ఆర్. మాధవన్ ఇటీవల ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురంధర్: ది రివెంజ్' చిత్రంలో కనిపించారు. ఈ మూవీ భారీ విజయం సాధించడమే కాకుండా భారీ కలెక్షన్లు రాబట్టి పలు రికార్డులు తిరగరాసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మాధవన్ యష్ రాజ్ ఫిలిమ్స్ వారి 'ఆల్ఫా'తో పాటు, తమిళంలో అదృష్టశాలి, జీడీఎన్, 'సర్కిల్' అనే బైలింగువల్ ప్రాజెక్ట్‌లలో నటిస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు. అంతేకాకుండా పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న ఆయన తన వ్యక్తిగత జీవితంపై, అలాగే తన కొడుకు కెరీర్ విషయంలో తీసుకుంటున్న కీలక నిర్ణయాల గురించి చెప్తూ ఎమోషనల్ అవుతున్నాడు. తాజాగా, మాధవన్ ఇన్‌స్టా?గ్రామ్ ద్వారా పెట్టిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. ఆయన ఒక హెల్త్ బ్రాండ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా, పాత ఇంటర్వ్యూ క్లిప్‌లను వాడుకుంటూ తమ బరువు తగ్గే ప్రోగ్రామ్‌లను ప్రమోట్ చేసుకుంటున్న 'ఎలివేట్ నౌ' అనే వెల్నెస్ సంస్థకు ఆయన లీగల్ నోటీసులు పంపినట్లు సమాచారం. ఈ విషయాన్ని మాధవన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ ప్రజలను హెచ్చరించారు. సదరు హెల్త్ బ్రాండ్ మాధవన్ గతంలో మాట్లాడిన ఒక ఫిట్‌నెస్ ఇంటర్వ్యూ వీడియోను, ఫోటోలను వాడుకుంటూ సోషల్ మీడియాలో రీల్స్ రూపంలో యాడ్స్ రన్ చేసిందట.

దీనివల్ల మాధవన్ స్వయంగా ఆ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నట్లు తెలుసుకున్న నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. ఈ విషయంపై మాధవన్ స్పందిస్తూ "ఎంత సిగ్గుచేటు! ఇలాంటి సంస్థలు తాము చేస్తున్న తప్పుల నుండి ఎలా తప్పించుకోగలమని భావిస్తున్నాయి? ఎవరిదో పాత ఇంటర్వ్యూ క్లిప్ తీసుకుని, దాన్ని మీ బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌గా ఎలా వాడుకుంటారు?" అని ఫైర్ అయ్యారు. అంతేకాకుండా ఇప్పటికే సదరు సంస్థకు లీగల్ నోటీసులు పంపినట్లు స్పష్టం చేసిన ఆయన, ఇలాంటి సంస్థల పట్ల ప్రజలు, అభిమానులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నిజానికి మాధవన్ తన ఫిట్‌నెస్ విషయంలో ఎలాంటి కృత్రిమ పద్ధతులు, మందులు వాడరని ఇండస్ట్రీలో మంచి పేరుంది. కేవలం 21 రోజుల్లోనే ఆయన ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ , మితంగా తినడం, క్రమశిక్షణతో కూడిన అలవాట్ల ద్వారా అద్భుతమైన బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ సాధించారు. ఎటువంటి కఠినమైన డైట్లు లేకుండానే కేవలం సహజ పద్ధతుల్లో బరువు తగ్గానని ఆయన గతంలో చెప్పారు. అలాంటి తన వీడియోలను కమర్షియల్ వెయిట్ లాస్ ప్రోగ్రామ్‌ల కోసం వాడుకోవడంపై ఆయన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం ఈ విషయంపై సోషల్ మీడియాలో సంచలనంగా మారింది.

BCINEET OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 128 | గురువారం | 21-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

# ఘనంగా "ఫస్ట్ టైం" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్

## "ఈ పిల్ల నేను అనుకోనేలేదు" సాంగ్ లాంచ్

హేమంత్ ఇప్పలపల్లి కథ రాసుకుని తానే దర్శక నిర్మాతగా వ్యవహరిస్తూ తక్కువ బడ్జెట్ తో హై టెక్నికల్ వాల్యూస్ తో నిర్మిస్తు భారతదేశంలోనే అతిపెద్ద ప్రతిష్టాత్మక వి ఎఫ్ ఎక్స్ సినిమాగా నిర్మించబడుతున్న సినిమా "ఫస్ట్ టైం". నేడు ఈ సినిమాకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ మరియు సాంగ్ లాంచ్ ఘనంగా జరిగాయి. ఈ సినిమాలో సౌరబ్ ధింగ్ర హీరోగా పరిచయం అవుతుండగా 'బిగ్ బాస్' ఫేమ్ అఖిల్ సార్థక్ సెకండ్ లీడ్ గా అనిక్క విక్రమన్ హీరోయిన్ గా ఇతర ముఖ్య పాత్రల్లో మైమ్ గోపి, శివ, భూపాల్ రాజు, గాయత్రి గుప్త, అన్నపూర్ణమ్మ, అజయ్ రత్నం, ఢీ పండు నటిస్తున్నారు. శ్రీ వెంకట్ మరియు సూరజ్ ఎస్ కురుప్ సంగీతాన్ని అందించగా వేణు మురళీధర్ మరియు రామ్ సినిమాటోగ్రాఫర్లుగా పనిచేశారు.



ఏఐ ని ఎక్కడ ఇన్వాల్వ్ చేయకుండా ఎచ్ఐ( హ్యూమన్ ఇంటలిజెన్స్) తో హై రేంజ్ గ్రాఫిక్స్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఘనంగా జరిగింది. ఈవెంట్ కి అతిథులుగా సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ గారు, మాజీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గారు, బిగ్ బాస్ ఫేమ్ దివ్వెల మాధురి గారు,జీ చీఫ్ ఎడిటర్ భరత్ కుమార్ విచ్చేయగా ముఖ్యఅతిథిగా అందాల తార పాయల్ రాజ్ పుత్ విచ్చేశారు.

ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ : "నేను చిత్ర పరిశ్రమకు వచ్చి 50 సంవత్సరాలు. ఇప్పటికి నేనే పెళ్లి చేసుకోవాలంటే కష్టం కానీ రాజమౌళి గారిని ఆదర్శంగా తీసుకుని హేమంత్ ఒకరే ఒక సినిమాకు సంబంధించిన ఎన్నో పనులు చేయడం అందరం అభినందించవలసిన విషయం. ఓ సరికొత్త కథతో కొత్త కాన్సెప్ట్ తో కొత్త కుర్రాళ్ళు చేసే ప్రయత్నాన్ని అందరం అభినందించవలసిన విషయం. ఈ నెల 22వ తేదిన రానున్న ఫస్ట్ టైం చిత్రాన్ని ప్రేక్షకులు అందరూ చూసి సినిమాకు మంచి విజయం అందించాలని కోరుకుంటున్నాను" అన్నారు .



సంగీత దర్శకుడు శ్రీ వెంకట్ మాట్లాడుతూ : "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. ఈ సినిమాకు హేమంత్ గారు మూల స్తంభం వంటి వారు. సినిమాకు కావలసిన సంగీతాన్ని ఆయన దగ్గర ఉంది చేయించుకున్నారు. సినిమా తప్పకుండా అందరికీ నచ్చుతుంది. మీడియా వారు సినిమా విజయానికి సహకరించాలని కోరుకుంటున్నాను. నన్ను నమ్మినందుకు హేమంత్ గారికి థాంక్స్" అన్నారు.

నటి గాయత్రి గుప్తా మాట్లాడుతూ : "సహజంగా సమాజంలో ఒక మార్పు రావాలంటే ప్రత్యేకమైన మనుషుల వల్లనే అవుతుంది. అటువంటి వ్యక్తులు దువ్వాడ శ్రీనివాస్ గారు, మాధురి గారు. పాయల్ ఎంతో బలమైన వ్యక్తిత్వం కలిగిన వ్యతి. ఇటువంటి కొత్త తరహా చిత్రాన్ని తీయడం, హేమంత్ గారు అన్ని చూసుకోవడం చాలా గొప్ప విషయం. 22న ఈ సినిమాను అందరూ చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటి అనిక్క విక్రమన్ మాట్లాడుతూ : "మా సినిమాకు ముందు నుంచి అండగా నిలబడిన పాయల్ కు ముందుగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇక్కడికి వచ్చిన అందరికీ థాంక్స్. సినిమాను అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

జీ చీఫ్ ఎడిటర్ భరత్ కుమార్ మాట్లాడుతూ : "ఈ సినిమాను మొదలు నుండి చూస్తున్నాను. ఈ సినిమా పూర్తిగా హేమంత్ గారి కష్టమే. హీరో మీద ఆధారపడి సినిమాలు నడుస్తున్న ఈ సమయంలో దర్శకుడు సినిమాగా తెరకెక్కనున్న సినిమా ఫస్ట్ టైం. ఈ సినిమాకు విఎఫ్ఎక్స్ చాలా బలం. సినిమా ద్వారా అందరికీ మంచి పేరు వస్తుంది. ఇటువంటి సినిమాను ప్రోత్సహిస్తే మరిన్ని మంచి సినిమాలు వస్తాయి" అన్నారు.

దర్శకుడు హేమంత్ ఇప్పలపల్లి మాట్లాడుతూ : "ఈ సినిమాకు వెనుక ఉండి మాకు ధైర్యం ఇచ్చిన వ్యక్తి పాయల్. ఈ కార్యక్రమానికి వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేస్తున్న అందరికీ థాంక్స్. అందరూ ఈ సినిమాను ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాను అందరూ సినిమా థియేటర్ లో చూడాలి" అన్నారు.

బిగ్ బాస్ ఫేమ్ దివ్వెల మాధురి మాట్లాడుతూ : "ఫస్ట్ టైం చిత్రం సనాతన ధర్మానికి, ఆధునికతకు అద్దం పట్టేలా ఉంది. ఒక సినిమా చేయడంలో ఎంత కష్టం ఉంటుందో చూస్తున్నాను. ఈ సినిమా చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

మాజీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ : "అందరికీ నమస్కారం. ఒక సినిమాకు రచన, దర్శకత్వం, నిర్మాణం, ఎడిటింగ్ వంటి ఎన్నో పనులు ఒకరే చేయడం చాలా కష్టం. అటువంటి హేమంత్ గారు ఈ సినిమా చేయడం గొప్ప విషయం. ఈ విశ్వంలో అందరికంటే పైన ఉండే బ్రహ్మ దేవుని చూపిస్తూ, ఈ విశ్వాన్ని ఎలా ముందుకు నడిపిస్తారో చూపిస్తున్నట్లు ఉంది. థియేటర్ కి వెళ్ళి ఈ సినిమా చూడతాగినట్లు ఉంది. మమ్మల్ని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు సౌరబ్ ధింగ్ర మాట్లాడుతూ : "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ థాంక్స్. మాకు వెన్నుండి మా సినిమాను మార్కెట్ లోకు తీసుకుని వెళ్ళిన మా స్పందన గారికి స్పెషల్ థాంక్స్. ఈ సినిమా కోసం మా దర్శకుడు తమ కుటుంబానికి దూరంగా ఉండి ఎంతో కష్టపడ్డారు. ఈ కార్యక్రమానికి వచ్చి అతిధులుగా వచ్చి మా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకుని వెళ్లేందుకు తోడ్పడినందుకు చాలా థాంక్స్. నాకు ప్రతి విషయంలో నాకు అండగా నిలబడి నన్ను ప్రోత్సహిస్తూ వచ్చిన పాయల్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇంతకాలం నీ వల్ల నేను గర్వపడ్డాను, ఇప్పుడు నా వల్ల నువ్వు గర్వపడేలా చేస్తాను" అన్నారు.

నటి పాయల్ రాజ్ పుత్ మాట్లాడుతూ : "అందరికి నమస్కారం. ఈ కార్యక్రమానికి వచ్చి మా సినిమాకు సపోర్ట్ చేస్తున్న మీడియా వారికి థాంక్స్. ముందుగా దర్శకులు హేమంత్ గారికి ఆల్ ది బెస్ట్. ఆయన ఈ సినిమా కోసం సర్వం పెట్టి పని చేశారు. విడుదల తర్వాత ఈ సినిమాలో ముఖ్యంగా విఎఫ్ఎక్స్ గురించి మాట్లాడతారు. ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి రికార్డు సృష్టిస్తుంది. అలాగే చిత్రంలో నటించిన నటీనటులకు మంచి గుర్తింపు వస్తుంది అని అర్థం అవుతుంది. సౌరబ్ గురించి చెప్పాలి అంటే సినిమా అనేది ఒక ప్రతిజ్ఞలా తీసుకుని ఈ సినిమా కోసం పని చేశారు. చాలా ఉన్నత స్థాయికి వెళ్ళాలని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

**నటీనటులు :** సౌరబ్ ధింగ్ర హీరోగా, అఖిల్ సార్థక్ సెకండ్ లీడ్ గా అనిక్క విక్రమన్ హీరోయిన్ నటిస్తుండగా ఇతర ముఖ్య పాత్రల్లో మైమ్ గోపి, శివ, భూపాల్ రాజు, గాయత్రి గుప్త, అన్నపూర్ణమ్మ, అజయ్ రత్నం, ఢీ పండు నటిస్తున్నారు.

**సాంకేతిక వర్గం :**

రచయిత ఎడిటర్ విఎఫ్ఎక్స్ లీడ్ నిర్మాత మరియు దర్శకుడు : హేమంత్ ఇప్పలపల్లి

సంగీతం : శ్రీ వెంకట్ మరియు సూరజ్ ఎస్ కురుప్

సినిమాటోగ్రఫీ : వేణు మురళీధర్ మరియు రామ్

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : పి. రాజశేఖర్

పి ఆర్ ఓ : ఎస్ నాగేశ్వరరావు (ఎస్ఎన్ఆర్)

మార్కెటింగ్ పార్టనర్ : పుష్యమి మీడియా

పబ్లిసిటీ డిజైనర్ : వెంకట్ మజ్జి